కర్నూలు | నంద్యాల

వార్త

17 మే , 2023 బుధవారం పేజీలు 4


## కన్నకొడుకు కష్టాన్ని చూసి చలించిన.. నారా భువనేశ్వరీ

### - వాలంటీర్లతో మీ రుణం ఎలా తీర్చుకోవాలో?



**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల ప్రజల్లో వచ్చిన విసుగు వ్యతిరేకతతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నందమూరి నారా కుటుంబ సభ్యులు సోమవారం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి నారా లోకేష్ తల్లి నారా భువనేశ్వరీ పాదయాత్ర చేసిన తీరును తెలుసుకొని నడిచే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని గత వందరోజులుగా సుమారుగా 1200 కిలో మీటర్ల పాదయాత్ర చేసి అలసినప్పటికి, కాళ్లు వాసినప్పటికి తల్లి కష్టాన్ని చూసి చలించి పోయింది. అతనితో పాటు వాలంటీర్లుగా వ్యవహరిస్తున్న వారిని అప్యాయంగా పలకరించి నా బిడ్డతో పాటు మీరు నడుస్తున్నారని మీ రుణం ఎలా తీర్చుకోవాలో అర్ధం కావడం లేదని యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తు కంటికి రెప్పలా చుసుకుంటున్న యువగళం వాలంటరీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలుచెప్పిన భువనేశ్వరీ, నేను ఒక అరపూట నడిస్తేనే చుక్కలు కనబడ్డాయి. అలాంది మీరు 100 రోజులుగా ఎండను, వర్షాన్ని లెక్కచేయకుండా రాత్రి, పగలు కష్టపడి మీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. యువగళం కోసం మీ కుటుంబాలను కూడ వదలిపెట్టారు. అది చాల పెద్ద విషయం ఈ పాదయాత్రకు మీ కుటుంబ సభ్యులు కూడ ఒప్పుకొని ఇక్కడికి పంపినందుకు మీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భువనేశ్వరీ తెలిపారు. రాత్రి వాలంటీర్లందరికి సమావేశమై స్వయంగా యోగక్షేమాలు తెలుసుకొని వారందరికి తనే భోజనం వడ్డించి అప్యాయంగా పలకరించడం వాలంటీర్లు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు.

## ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలి

### - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జయరాం

**ఆస్పరి, మే 16, ప్రభాతవార్త**

గ్రామస్థాయిలో పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారి జవాబుదారితనంతో పనిచేయాలని అప్పుడే ప్రజల సమస్యలు తీరి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కైరుప్పుల గ్రామంలో రూ. 40లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 21లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన గ్రామసచివాలయంలో సర్పంచ్ కాసారం తిమ్మక్క అధ్యక్షతన సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే ప్రతి అధికారి భాద్యతతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థతోనే రైతులు, ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సొసైటీ చైర్మన్ గోవర్ధన్, మాజీ మండల కన్వినర్ రామాంజనేయులు, కన్వినర్ పెద్దయ్య, వైసిపి నాయకులు బిటెక్ వీరభద్రి, రంగన్న, వీరేష్, గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## పాములపాడు మండంలో.. జిల్లాకలెక్టర్ ఆకస్మీక తనిఖీ

**పాములపాడు, మే16, ప్రభాతవార్త :** పాములపాడు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను, వైద్యవాలను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని శామూన్ ఆకస్మీకతనిఖీలు నిర్వహించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు.

**ఆర్బీకే కేంద్రం తనిఖీ :** పాములపాడులోని ఆర్బీకే కేం ద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మీక తనిఖీ నిర్వహించి కియోస్కి మిషన్ పనితీరును పర్యవేక్షించారు. ఎరువుల పంపిణి, పంట సాగుకు సంబంధించి నాణ్యమైన విత్తనాల సరఫరాపై ఏవో ఫణీశ్వరెడ్డితో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. రైతన్నలకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందచేసేందుకు మండల పరిధిలో ఎరువుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మీతనఖీలు నిర్వహించాలని వ్యవసాయాధికారులు జిలాకల కలెక్టర్ సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో :** మండల కేం ద్రమైన పాములపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యశాలలో హజరుపట్టికను, రికార్డుగదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో అల్ట్రాసౌండింగ్ మిషన్ ఉన్నా ఆపరేటర్ నియామకం లేకపోవండతో నిరుపయోగంగా ఉందని సిబ్బంది నియామకం చేపట్టాని వైద్యాధికారిణి నాగలక్ష్మిదేవి కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు.

**పదిలో ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించండి :** పదిలో ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఎంఇవో బాలాజినాయక్, హెచ్‌యం వెంకటసుబ్బకు సూచించారు. పాములపాడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12న పాఠశాల ప్రారంభరోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తప్పనిసరిగా అందచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రత్నరాధిక, ఎంపిడివో సుమిత్రమ్మ, ఏఇ రాఘవేం ద్ర రావ్, ఐఆర్టీ రాంమూర్తి, షంషుద్దీన్, సిఆర్పీలు మల్లిఖార్జున నాయక్, రామలింగనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## యువగళం సందర్బంగా.. భూమా అఖీల ప్రియ.. ఏవి వర్గాల మధ్య ఘర్షణ



నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నంద్యాల నియోజకవర్గానికి ప్రారంభమై అందరు ఘనస్వాగతం పలికారు. కొన్ని మీటర్ల దూరం రాగానే భూమా అఖీల ప్రియ, ఏవి సుబ్బారెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతవరణం చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు బహబాహీగా తపడ్డారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకునానరు. ఈఘర్షణలో ఏవి సుబ్బారెడ్డిపై కొందరు వ్యక్తులు దాడిచేశారు. చొక్కా చీనిగిపోయి పోలీసులు జోక్యంచేసుకొని ఏవి సుబ్బారెడ్డిని ఆప్రాంతం నుంచి కారులో తరలించారు. పట్టణంలో టిడిపి పార్టీ బలోపేతానికి నారా లోకేష్ ప్రయత్నం చేస్తున్నప్పటికి స్థానిక నాయకుల మధ్య ఐక్యమత్యం లేకపోవడంతో బుధవారం జరిగే పాదయాత్రలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయోనని పట్టణ ప్రజలుచర్చించుకుంటున్నారు.

**నంద్యాల, ప్రభాతవార్తః**



## రోడ్డు ప్రమాదాల నివారణకు.. పటిష్టమైన చర్యలు



**ఆదోని రూరల్, మే 16, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేసి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వాహనదారుల భద్రత కోసం ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. ఓవర్‌లోడ్, ఓవర్ స్పీడ్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్కూల్, ఆటోలో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిస్తుంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ఆ యొక్క ప్రదేశాన్ని బ్లాక్ స్పాట్‌గా గుర్తించి అక్కడ నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రదేశంలో ఎటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్య లేకుండ చూడాలన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలకు గురి కాకుండ ప్రజలకు తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీశిర దీప్తి, మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం కోసం బతకడిం..!

### టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకల సందర్బంగా.. 52 జంటలకు వివాహాలు



**కర్నూలు, మే 16 ప్రభాతవార్తః** జీవితంలో పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్కరు తమ కోసం కాకుండా కుటుంబం కోసం బతకడం అలవాటు చేసుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సౌజన్యంతో టీజీవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ వివాహాలు చేసుకున్న 52 జంటలకు టీజీవీ గ్రూపు సంస్థ ల సీ.ఎం.డీ. టీజీ భరత్ ఒక్కొక్క జంటకు 60 వేల రూపాయల చెక్కులను అందజేశారు. నగరంలోని హోటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో పాటు ఆయన సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి, కుమారుడు టీజీ భరత్, ఆయన సతీమణి శ్రీమతి శిల్పా భరత్, కుమార్తెలు కృష్ణ జోష్న, మౌర్య, మనవరాలు పాణ్యా, పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ నూతన జంటలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ ఫ్యాక్టరీలో పొగ, మద్యం తాగని వారికి నాన్ స్మోకింగ్, నాన్ ఆల్కహాలిక్ అలవెన్సుగా 3000 మందికి దాదాపు నెలకు 45 లక్షల రూపాయలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పొగ తాగడం, మద్యం సేవించడం వంటి దురలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం పరిస్థితుల్లో మామూలుగా ఉన్న వారికే అనారోగ్యాలు వస్తున్నాయని ఇక పొగ, మద్యం సేవించడం ద్వారా డబ్బులు పెట్టి మరి వ్యాధులను తెచ్చుకోవడం ఎందుకని అన్నారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో వివాహాలు చేసుకున్న వారిలో అర్హత ఉన్న వారు ఎవరైనా ఉంటే తమ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లతో కుటుంబం కోసం జీవించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి ఏదైనా అవసరమైతే సహాయం చేసేందుకు కృషి చేస్తామని వివరించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వివాహాలు ఎవరి ఇళ్ల వద్ద వారు చేసుకునే విధంగా చేశామని చెప్పారు. పెళ్లి చేసుకున్న నూతన దంపతులకు ఒక్కొక్క జంటకు 60 వేల రూపాయలతో పాటు పెళ్లి బట్టలు, తాళిబొట్టు, కాళ్ల మెట్టెలు, అందజేయడం జరిగిందని తెలిపారు. టిజీవీ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సౌజన్యంతో పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఒక్కరికి వివాహ శుభాకాంక్షలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు.

## అవ్వా కులాసాగా ఉన్నావా...!

### - పాదయాత్ర ఉత్సాహభరితంగా సాగిన వైనం..





**బండిఆత్మకూరు, మే 16, ప్రభాతవార్తః** అదే గ్రామంలో షెక్ హుస్సేన్‌బేగ్‌తో మాటమ ంతి మాట్లాడారు. ముస్లీం కుటుంబాల్లో ఒక్కసారైనా హాజ్‌యాత్రకు వెళ్లి వారి ప్రవక్తను సందర్శించుకొని రావాలనే చిరకాల కోరిక ఉంటుంది. వృద్దురాలి షెక్ హుస్సేన్‌బేగ్‌తో మాట్లాడుతూ నీ చిరకాల కోరిక అయిన హాజ్‌యాత్రకు వెళ్లెందుకు నేను సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. 60 సంవత్సరాలు దాటిపోయాయి. ఏడాది క్రితం భర్త చనిపోయారు. బ్రతుకు బండిని నడిపిస్తున్న అవ్వకు సొంత మనవడిలా నారా లోకేష్ నడిచివచ్చి భరోసా ఇచ్చారు. పార్నపల్లె గ్రామంలో యువగళం పాదయాత్ర సాగుతున్నప్పుడు దారి పక్కనే షేక్ హుస్సేన్‌బేగ్ అనే వృద్దురాలు సైకిల్ ఫంక్షర్‌షాపు నడుపుతూ కనిపించింది. అవ్వతో మాట్లాడిన లోకేష్ అశ్చర్యం నొందారు. భర్త షేక్ అబ్దుల్ హాకిమ్ 70 సంవత్సరాలు వయసులో ఫంక్షర్‌షాపు నడుపుతూ తనను పోషించేవాడని ఏడాది క్రితం కిడ్ని సమస్యతో భర్త చనిపోవడంతో గతంలో తాను నేర్చుకున్న సైకిల్ పంక్షర్ ఇప్పుడు ఉపాధిగా మారిందని వివరించింది. రోజంతా పనిచేస్తు రూ.150లు ఆదాయం రావడం కష్టంగా ఉందని నెలకు కరెంటు బిల్లు మాత్రం రూ.500 దాటిపోతుందని అవేదన వ్యక్తం చేశారు. హాజ్‌యాత్రకు వెళ్లాలనే జీవిత కాల కోరిక అని దాని కోసం తిని తినక రూ.10 వేలు దాచుకున్నానని హాజ్‌యాత్రకు వెళ్లాలంటే లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిసి దాచుకున్న పదివేల రూపాయలతో పేద మహిళలకు చీరెలు కొని పంపిణి చేశానని చెప్పింది. 60 సంవత్సరాలు పైబడిన ఆ ముస్లీం వృద్దురాలు ఏవరిపై అధారపడకుండా తన కాళ్ళపై తాను నిబడడం చూసిన లోకేష్ ఆమెను అభినంధించారు. నిస్సహరాయురాలైన వృద్దురాలు కష్టపడే తత్వం, దాన గుణంతో నలుగురికి సేవ చేస్తున్న షెక్ హుస్సేన్‌బేగ్ ఆదర్శ మహిళా అని కొనియాడారు. ఆమె జీవితకాల కోరిక అయిన హాజ్‌యాత్రకు తన సొంత ఖర్చుతో పంపుతానని ఆమెకు భరోసా ఇచ్చారు. చివరి రోజు లోకేష్ పాదయాత్రకు వెంగళ్‌రెడ్డి పేట నుంచి శ్రీనివాసులు అధ్వర్యంలో 60 మంది టిడిపి కార్యకర్తలు బండిఆత్మకూరు చేరుకొని లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈయన వెంట ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, (లాయర్) నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, మనోహార్ చౌదరి, బోధనం మల్లేశ్వరీ, వెంగళ్‌రెడి పేట శ్రీనివాసులు, మద్దిగారి మదన్‌భూపాల్, ఉపసర్పంచ్ లింగారెడ్డి, షేట్ నాగేశ్వర్‌రావు, వెంకటరామయ్య, తాటికొండ బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.



యువగళం పాదయాత్రలో .. భాగంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శ్రీశైలం నియోజకవర్గంలోని బండిఆత్మకూరు మండలంలో 101 రోజు పాదయాత్ర నియోజకవర్గ ఇంచార్జీ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ఉత్సాహభరితంగా కొనసాగింది. వేలాది మందిగా కార్యకర్తలు వాలంటీర్లు ఆయన పాదయాత్రలో అడుగులో అడుగేసుకుంటూ యాత్ర కొనసాగించారు. పార్నపల్లె గ్రామంలో లోకేష్ ప్రతిఒక్కరిని పలకరిస్తు అవ్వా కులాసా, తాతా కులాసా అంటూ పలకరిస్తు సాగిపోతున్నారు.

## మహకుంభాభిషేక మహోత్సవంకు మంత్రివర్యులకు ఆహ్వానం



**శ్రీశైలంప్రాజెక్టు, మే16, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ఈ నెల 25 నుండి 31 వరకు జరుగబోయే మహకుంభాభిషేక మహోత్సవంకు పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరుగుతోంది. ఇందులో బాగంగా మంగళవారంనాడు విజయవాడలో ఏపి రాష్ట్ర హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాను కలిసి మహ కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానాంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం కార్య నిర్వహణాదికారి ఎస్. లవన్న, స్వామివార్ల ప్రధాన అర్చకులు హెచ్. వీరయ్యస్వామి, సీనీయర్ వేదపండింతులు గంటి రాధకృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా వార్లకు వేద ఆశీర్వచనంతో, శేషవస్త్రలు, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

### : దోభిపనికి వెళ్లి నేలకొరిగిన వెంకటేశ్వర్లు

**శిరివెళ్ల, మే 16, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని బోయ లకుంట్ల గ్రామంలో రజకుడు దోభి పనికి వెళ్లి నేలకొరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం మేకల వెంకటేశ్వర్లు అనే రజకుడు దోభి పనికి వెళ్లగా అధిక ఎండకు దాహం సమస్య తలెత్తి స్పృహ తప్పిపడిపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు బంధువులు బోరున విలపించారు. కుటుంబ యజమాన్ని మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు పెద్ద దిక్కునుకోల్పోయారు. ప్రభుత్వం స్పందించి బాధిత కటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు సూచించారు.

## బాల్య వివాహాలను ఆపండి

### - పిల్లలు బడి మానేయకుండ చూడాలి - ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని, మే 16, ప్రభాతవార్త :** డివిజన్‌లో బాల్య వివాహాలను ఆపాలని అలాగే పిల్లలు బడి మానేయకుండ చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బాల్య వివాహాల సంపూర్ణ నివారణపై డివిజన్‌లోని అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, వలసలు, మూఢనమ్మకాలు, ఆడపిల్లల భద్రత తదితర కారణాల వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాల నివారణకు రాష్ట్రంలో ఉన్న మహిళా కలెక్టర్లు, మహిళా ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాలికలకు 18ఏళ్ల లోపు, బాలురకు 21ఏళ్లలోపు వివాహాలు జరుగకూడదన్నారు. ప్రధానంగా ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మాతృమరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఆడపిల్లల భవిష్యత్తు బాగుండేలా సమాజంలో మార్పుకు అధికారులతో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఆయన సూచించారు. వయసుకు ముందే పెళ్లి చేయడం వల్ల కలిగే అనర్థాలను వాలంటరీలు, ఏఎన్ఎంలు గ్రామాల్లోని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. గర్భిణీస్త్రీలు, కౌమార దశలో ఉన్న బాలికల్లో రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందించడం జరుగుతుందని వాటిని వేసుకునేలా అంగన్‌వాడి సిబ్బంది, ఏఎన్ఎంలు దృష్టి పెట్టాలన్నారు. బడిఈడు పిల్లలు బడి మానేయకుండ సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, తహశీలార్లు, సిడిపిఓలు, ఎంపిడిఓలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు కార్యాలయం ఎదురుగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం

### - మంత్రి బుగ్గన అనుచరులు నా పొలం రహదారి మూసేశారు

**నంద్యాల, మే 16, ప్రభాతవార్తః** ఉదయాన్నే గ్రామం నుంచి పెట్రోల్ క్యాన్‌తో మోటార్ సైకిల్‌పై 10 గంటల సమయానికి కలెక్టరు రాకమునుపే కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై కలెక్టరు కార్యాలయం ఎదురుగా పెట్రోల్ పోసేసుకున్నారు. అతను తెలిపిన వివరాల మేరకు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన అనుచరులు దౌర్జన్యాలు చేస్తున్నారని నా పొలంలోకి వెళ్లేమార్గం మూసివేసి అందులో వాటాలు అడుగుతున్నారని తన పొలం కోసం రాత్రి పగలు తేడా లేకుండా హింస్తున్నారని ఎన్నిసార్లు అధికారులకు మొర పెట్టుకున్నా తనకు న్యాయం జరగలేదని కలెక్టర్ అఫీసు ఎదురుగా ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. తన చావుతోనైనా అధికారులు కళ్లుతెరుచుకొని న్యాయం చేస్తారని అప్పుటికైనా అధికారులు మారతారని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించినట్లు తెలిపారు. అక్కడ పోలీసు అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని నిప్పంటిచుకోవద్దని తెలిపారు. చివరికి అతన్ని పోలీసులు పట్టుకొని అరెస్టుచేసి కేసు నమోదుచేసినట్లు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నా పొలం లాగేసుకోవాలని చుస్తున్నారని అందుకు నిరసనగా పెట్రోల్ పోసుకొని కలెక్టరు అఫీసు ముందే ఆత్మహత్య చేసుకుంటున్నానని డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం కొమ్మూరి కొట్టాల గ్రామానికి చెందిన కొమ్మూరి రవి మంగళవారం కలెక్టరు కార్యాలయం ఎదురుగా రోడ్డుపై పెట్రోల్ క్యాన్‌తో వచ్చి పెట్రోల్ మీదుపోసుకొని హాల్‌చల్ చేశాడు.




# సంగపట్నంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**అవుకు,మే16,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని సంగపట్నం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం నిర్వహించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గ్రామ ప్రజలు గజమాలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ అర్హు లైన ప్రతిఒక్కరికి పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పథకాలతోపాటు అభివృద్ధిని కూడా సమానంగా రెండు కళ్లలాగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే సంగపట్నం గ్రామంలో అనేక అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలియజేశారు.వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన తెలియజేశారు.పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సంక్షేమ పాలనను మరింత చేరువచేయడానికి ప్రతి గ్రామసచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలియజేశారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలలో ఇప్పటికే 99శాతం మేర నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,ఎంపిడివో ఆజాంఖాన్,డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్‌బాబు,ఈవోఆర్డీ రామకృష్ణవేణి,ఏఈలు పక్కీరయ్య, కృష్ణారెడ్డి, పశువైద్యాధికారి ఐశ్వర్యా,ఏపీఎం విజయగోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగసుంకమ్మ,అవుకు మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు సంగాల ఆంజనేయులు,దస్తగిరి నాయుడు, లింగన్న, పెద్దకంబయ్య,తిమ్మయ్య,రాముడు,బాలాంజనేయులు,ఇమాన్‌షా,తప్పెట చిన్నరాముడు,తప్పెట రాజు,పురుషోత్తంనాయుడు,రామారావు,ముక్కమల్ల పుల్లారెడ్డి,పేరం వెంకటసుబ్బారెడ్డి,రేగటి రామసుబ్బారెడ్డి,పాలనాగిరెడ్డి,గిరి,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యయత్నంతో..
# ఉరుకులు పరుగులు తీసిన అధికారులు

- రైతుల కోసమా పరిశ్రమ కోసమా రోడ్డు వేస్తున్నది అంటున్న ప్రతిపక్షాలు
- రైతులకు అన్యాయం జరిగితే ప్రతిఘటించక తప్పదు
- డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి



**బేతంచెర్ల,మే16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొమ్మూరుకొట్టాల గ్రామంలో వ్యవసాయ భూములకు రోడ్డు పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా తన పొలంలో రోడ్లు వేస్తున్నారని ఒక యువ రైతు నంద్యాల కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో మండలంలోని అధికారులు ఉరుకులు పరుగులు పెడుతూ సమస్య వివరాలు తెలుసుకునే పనిలో పడ్డారు.మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం రెవెన్యూ విలేజ్ మజరా గ్రామమైన కొమ్మురుకొట్టాల గ్రామం నుండి పంట పొలాలలకు వెళ్లేందుకు అధికారులు రోడ్డు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు.అయితే గతంలో బండి రస్తా,కాలి రస్తా ఉండేవని వాటిని రోడ్డు పేరుతో 20అడుగులు వెడల్పున విస్తరిస్తే ఒప్పుకునేదిలేదని అదే గ్రామానికి చెందిన కొమ్మూరు రవికుమార్ అనే యువరైతు అధికారుల చుట్టు ఎన్నిమార్లు తిరిగినా పట్టించుకోలేదని మంగళవారం ఏకంగా నంద్యాల కలెక్టరేట్ ఎదుటే ఒంటి పై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో మండలంలోని రెవెన్యూ,పంచాయతీరాజ్ సంబంధిత అధికారులు సమస్య పై వివరాలు సేకరించేందుకు ఉరుకులు పరుగులు పెట్టారు.విషయం తెలుసుకున్న డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి కొమ్మూరు కొట్టాల కొంత మంది రైతులతోపాటు రవికుమార్‌ను తీసుకుని తహసీల్దార్ కార్యాలయం చేరుకోవడం జరిగింది.దీంతో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి బాధితుడు రవికుమార్‌తోపాటు రైతులతో విషయాన్ని ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పొలాలకు వేస్తున్న రోడ్డు రవికుమార్ పొలం సర్వేనంబర్ 179,180 నందు రెవెన్యూ రికార్డుల ప్రకారం కాలినడక ఉందని తెలిపారు.అయితే రైతుల కోసం వేస్తున్న రోడ్డుకు అందరు సహకరించాలని కోరారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీని పై పూర్తి విచారణ జరిపించి రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.పంచాయతీరాజ్ ఏఈ గణేష్ మాట్లాడుతూ డీఎంఎఫ్ ఫండ్ కింద రూ.20లక్షలతో 1900మీటర్ల గ్రావెల్ రోడ్డును పంట పొలాల కోసం వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.రైతుల అనుమతితోనే రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.బాధితుడు రవికుమార్ మాట్లాడుతూ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కాలినడక ఉన్న రోడ్డును దాదాపు 20 అడుగుల వెడల్పుతో వేసేందుకు అధికారులతోపాటు మంత్రి బుగ్గన అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఈ విషయం పై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా స్పందించకపోవడం వల్లే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు.ఈ సంఘటన పై డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.మంత్రి బుగ్గన తన అనుచరులతో రైతుల పై దాడి చేయించాలని ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు.అన్ని రకాలుగా సమాచారం సేకరించి తగిన రీతిలో రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు..
# టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు



**బనగానపల్లెరూరల్,మే16,ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య ఆశాజ్యోతి,మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతుల పేరునా ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌కట్ చేసి పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ టీజీ వెంకటేష్ కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షులు పి.ఎస్.నారాయణ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్,ఆర్యవైశ్య సంఘం బనగానపల్లె మండల అధ్యక్షులు టి.నాగేంద్ర,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి భరతుడు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు బచ్చు రమేష్,సాయిరామ్, గౌరవాధ్యక్షులు కేతేపల్లి శివచంద్రయ్య,గుండా శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి శ్రీరామ సుబ్రహ్మణ్యం(ఎస్ఎస్ఎం),జిల్లా మీడియా కో ఆర్డినేటర్ మధు,ఆర్యవైశ్య ప్రముఖులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,నూకల విజయ్‌కుమార్,కాసుల జంగంశెట్టి,బండారు ప్రకాష్,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బండారు లలిత,గౌరవాధ్యక్షురాలు నూకల వాసంతి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# రాలసీమ సమస్యలు పరిష్కారించాలని సంతకాల సేకరణ

**నంద్యాల విద్య,మే 16,ప్రభాతవార్త:** రాయలసీమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు రాయలసీమ సీట్టరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణి చేశామని స్టీరింగ్ కమిటీ నాయకులు యం.వి.రమణారెడ్డి తెలిపారు. మంగళవారం గోస్పాడు మండలంలోని ఎం.చింతకుంట, జూలపల్లె, నెహ్రునగర్,నాగులవరం, పసురపాడు, గోస్పాడు, శ్రీనివాసపురం, యాల్లూరు, జల్లెల గ్రామాలలో ప్రచారం చేసినట్లుగా ఆయన తెలిపారు. రాయలసీమ హక్కులు కాపాడుకునేందుకు నీళ్ళు, నిధులు, నియామకాల్లో రాయలసీమ వాటా ఇవ్వాలని, సంగశ్వరం వద్ద బ్యారేజ్ కం బ్రిడ్జి కట్టాలని, కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న ఎగుదభద్ర ప్రాజెక్టు పనులు ఆపాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో ఉద్యమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజగోపాల్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కురువ బాల చిన్న హుసేన్,ఉసేన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# 19న వాహనాల వేలంపాట

**పత్తికొండ,మే 16,ప్రభాతవార్త :** ఈ నెల 19వ తేదీన వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జి ప్రశాంత విజయకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19న శుక్రవారం నంద్యాల ఎస్ఈబి ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో పత్తికొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణం నందు వివిధ కేసుల్లో అక్రమ మద్యం,నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని వేలంపాటలో పాల్గొనే వారు ప్రవేశ రుసుం రూ.5వేలు చెల్లించి వారి పేర్లు 19వ తేదీన ఉదయం నమోదు చేసుకోవచ్చని ఈ ప్రవేశ రుసుం తిరిగి చెల్లించబడునన్నారు.

# పోలీస్‌లు మద్యం బాటిల్స్ స్వాధీనం

- మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసునమోదు

**పగిడ్యాల,మే 16,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన రవిగౌడు మద్యం బాటిల్స్ తరలిస్తుండగా నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల వద్ద పట్టుకున్నట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున మంగళవారం సాయంత్రం తెలిపారు. నందికొట్కూరు లోని వివిధ ప్రభుత్వ వైన్‌షాపుల నుండి 92, 18 ఎంఎల్ మద్యం బాటిల్స్ లను ఏలాంటి బిల్స్‌లేకుండా తీసుకుని వస్తుండగా మద్యంబాటిల్స్, బైక్ సీజ్ చేసి అతనిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కృష్ణుడు, పోలీస్ కానిస్టేబుల్స్‌పాల్గొన్నారు.

# సాధనచేస్తే ఏదైనా సాధించవచ్చు

**పగిడ్యాల, మే 16,ప్రభాతవార్త :** సాధనచేస్తే ఏదైనా సాధించవచ్చునీ పగిడ్యాల గ్రంథాలయఅధికారిణి కె.మద్దమ్మ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞానశిభిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనంపై ఆస్ట్రాలమిక్ బి.సాయికుమార్‌బాబు గురించివివరించారు.విద్యార్థులకు క్యారమ్స్,బొమ్మ చెప్పిన బంగారు నీతికథలో తెలివైన కాకి అనే కథను విద్యార్థులచేత గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ చదివించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు, మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమార స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# నగర పాలక సంస్థ కార్యాలయంలో అకస్మిక తనికి చేసిన ఏసి

**కర్నూలు మున్సిపల్, మే 16, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగస్థులు సమయానికి విధులకు హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనరు పివి రామలింగేశ్వర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాల్లో తిరిగి అటెండెన్స్‌లను ఆయన పరిశీలించారు. ఉద్యోగస్తులు ఈతనిఖీల వల్ల ఎప్పుడు తనిఖీచేస్తున్నారో అనే ఉద్దేశ్యంతో అప్రమత్తంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏవరి పనులు వారు సక్రమంగా నిర్వర్తిస్తు బాధ్యతాయుతంగా పనులుచేసినట్లయితే కర్నూలు నగర పాలక సంస్థకు మంచిపేరు వస్తుందని ఆయన అధికారులకు హితువు పలికారు. ఈతనిఖీల్లో మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఐ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ

**మద్దికెర,మే 16,ప్రభాతవార్త :** జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగేష్,డాక్టర్ శ్రీలక్ష్మిల ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చన్నారు. వృధానీటి నిర్మూలనే దోమల నివారణకు మార్గమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ భాషా ఆశా ఆరోగ్య కార్యకర్తలతో దోమల నిర్మూలనకు దోమల వల్ల వచ్చే వ్యాధులపై,డెంగ్యూ వ్యాధిపై గ్రామాల్లో అవగాహన పెంచుతామని,ఫ్రైడే డ్రైడే అమలు పటిష్టంగా జరుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ భాషా, పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్య నారాయణ,ప్రకాష్ రావు,ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్,ఫార్మాసిస్టు జ్యోతి,హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ తాండ్రపాడు గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

**కర్నూలు రూరల్,మే 16,ప్రభాతవార్త :** మండలంలోని ఈ తాండ్రపాడు గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ప్రాథమిక హెల్త్ సెంటర్ వైద్యాధికారి మరియు హెల్త్ సూపర్‌వైజర్ ఈపిఓఆర్‌డి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు క్లీన్‌గా ఉంచుకోవాలన్నారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేయరాదని,నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమల బెడద లేకుండ అన్నిరకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో ఏఎన్ఎం నర్సింగ్ సిబ్బంది,ఆశావర్కర్స్ ,వాలంటరీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం,గంధోధకం,పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)మంగళవారంనాడు పి.జ్యోతిర్మయి,శ్రీకృష్ణా డ్యాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే సం ప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏకదంతాయ,శివతాండవం,బో,,శంభో,అయిగిరినందిని తదితర గీతాలకు జి.దివ్యదర్శిని, ఆర్.శ్రీసాయి,మౌనశ్రీ,డి.లక్ష్మి అనన్య తదితరులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# వెంకాయపల్లె ఎల్లమ్మను దర్శించుకున్న కోనేటి ఆంజనేయస్వామి కమిటీ మెంబర్

**కర్నూలు రూరల్,మే 16,ప్రభాతవార్త :** వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం ఓర్వకల్ మండలం కొమ్ముచెరువు ఆలయ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ మెంబర్ ఆర్ నేటి రమేష్ వారి సతీమణి ఆర్ నేటి సుజితలు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన ఆర్ నేటి రమేష్ దంపతులకు ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే ఆర్ నేటి రమేష్ దంపతులను శాలువా,పూలమాలతో సత్కరించి అమ్మవారి నిమ్మకాయల దండ,తీర్థప్రసాదాలు అందచేశారు.

# వాలంటరీని నియమించండి సారూ..!

- ఒక్క పోస్టుకే నోటిఫికేషనా..

**మద్దికెర,మే 16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో మాలగేరిలో వాలంటరీ లేక ఆ కాలనీవాసులు ప్రభుత్వ పథకాలు తెలుసుకునేందుకు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయవలసి వస్తుంది. వివరాల్లోకి వెళితే మాలగేరికి సంబంధించి సంధ్య వాలంటరీ విధులు నిర్వహిస్తూ ఉండేది అనారోగ్యంతో ఆమె మృతిచెందడంతో అప్పటి నుండి వాలంటరీ లేక నెలలు గడుస్తున్నా నియమించలేకపోయారని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు చెప్పేందుకు వాలంటరీ ఎవరూ లేక తెలుసుకునేందుకు వ్యయప్రయాసాలు పడుతూ పక్క కాలనీలో ఉన్న ప్రజల నుండి సమాచారం తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మా కాలనీకి వాలంటరీలను నియమించాలని ఆ కాలనీవాసులు కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం :- మండల పరిధిలోని పెరవలి గ్రామ పంచాయతీకి సంబంధించి 39మంది వాలంటరీలు ఉండగా ఒక్క పోస్టు ఖాళీగా ఉండడంతో ఉండడంతో ఆ పోస్టుకు కూడా మంగళవారం నాడు జిల్లా స్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరణను ఈ నెల 17నుండి 19వ తేదీ వరకు ఉండగా 23న మౌలిక పరీక్ష ఉండునని ఎంపిడిఓ నరసింహమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# 30న జరిగే సిద్దేశ్వరం జల జాగరణ దీక్షను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,మే 16,ప్రభాతవార్త:** ఈ నెల 31న తలపెట్టిన సిద్దేశ్వరం జల జాగరణ దీక్షను జయప్రదం చేయాలని రాయలసీమ ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.మంగళవారం రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో సిద్దేశ్వరం ప్రజా శంకుస్థాపన ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతు గత 70ఏళ్ళుగా రాయలసీమ ప్రాంతం వెనుకబడి పోయిందని, సీమ ప్రాంతం నుండి ముఖ్యమంత్రులు,మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్నప్పటికి వారి నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ కరువులకు, వలసలకు, ఆత్మహత్యలకు నిలయంగా మారిందన్నారు. తక్షణమే రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని అలాగే సీమకు ఇచ్చినప హామీలను నెరవేర్చాలని, సిద్దేశ్వరం వద్ద నిర్మిస్తున్న ఐకానిక్ తీగల బ్రిడ్జికి బదులుగా బ్రిడ్జితో కూడిన అలుగును నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సీమ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జరిగే దీక్షలో భారీగా విద్యార్థులు, రైతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యవర్గ సభ్యులు రత్నంఏసేపు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారాయుడు, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు ఆంజినేయులు, మండల నాయకులు నాగస్వాములు, బిసి సంక్షేమ సంఘం నాయకులు సుబాష్‌యాదవ్, స్వామిదాసు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# 'వైభవంగా పెద్దమ్మతల్లి దేవర ఉత్సవాలు .."

- వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



**కమ్మువారిపల్లె(కొలిమిగుండ్ల), మే 16, ప్రభాతవార్త :** మండలంలోని కమ్మువారిపల్లె గ్రామంలో మంగళ వారం పెద్దమ్మతల్లి దేవర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామపెద్దల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, సాంప్రదాయ పద్దతిలో పెద్దమ్మతల్లి దేవర ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బనగాన పల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ నేత కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, సంజామల మాజీ జడ్పీటీసీ సభ్యులు చిన్నబాబు, కొలిమిగుండ్ల మండల వైసీపీ కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, కామిని తిమ్మారెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్టారెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య, కోటపాడు ఈశ్వరరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మువారిపల్లె వైసీపీ నాయకులు సర్పంచ్ కొండయ్య, రామ్మోహన్, పుత్తూరి వెంకటేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్నకు చెప్పాం స్పందించారు

**మద్దికెర,మే 16,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆనందపడేలా ప్రతి పేదవాడికి న్యాయం చేకూరేలా అర్హత ఉండి లబ్ధిపొందని ఎవరైనా ఉంటే నాకు చెప్పండి అంటూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి మంచి స్పందన రావడం జరిగింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బసినేపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ సోమవారం 1902కు చరవాణి ద్వారా తమ గ్రామానికి ఏర్పడినటువంటి ప్రధాన సమస్య మాగ్రామం నుండి జొన్నగిరి వరకు 4కి.మీలు రోడ్డు అస్తవ్యస్థంగా తయారైనా ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. అయితే తెలిపిన 24గంటలలోపే డివిజన్ స్థాయి అధికారులు వచ్చి పరిశీలించి జిల్లా స్థాయి అధికారులకు నివేదిక పంపించారు. త్వరలో నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని డిప్యూటీ ఇంజనీర్ మోహన్ తెలిపారు.

# ఆడ ఏడిస్ ఈజిప్టై దోమకాటు ద్వారా డెంగీ వ్యాధి సంక్రమిస్తుంది

**దేవనకొండ,మే 16,ప్రభాతవార్త :** ఆర్థోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్‌ల వల్ల డెంగీ వ్యాధి వస్తుందని ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమల ద్వార సంక్రమిస్తుందని మెడికల్ ఆఫీసర్ విజయభాస్కర్ తెలిపారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలకు డెంగీ వ్యాధి గురించి తెలియజేసేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ ఏడిస్ ఈజిప్టై దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ జాతి దోమ పైన నల్లని,తెల్లని చారలు ఉండడం వల్ల దీనిని టైగర్ దోమ అని కూడా పిలుస్తారన్నారు. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందన్నారు. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చన్నారు. దోమ కాటు ఆరోగ్యానికి చేటని కావున సమాజంలో ప్రతిఒక్కరు దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెంగీ జ్వరం రాకుండ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,పిహెచ్‌సి సిబ్బంది ఈశ్వరయ్య, రాంమోహన్, ఉమాభాయి,హనుమంతమ్మ,ఏఎన్ఎం,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వర్మీకంపోస్టు కేంద్రాలు పరిశీలన

**హొలహర్వి,మే 16,ప్రభాతవార్త :** మండలంలోని బాపురం,గూళ్యం,సిద్దాపురం గ్రామాలలో మంగళవారం ఈఓపిఆర్‌డి మల్లికార్జున వర్మీకంపోస్టు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం వర్మీకంపోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న చెత్తను సేకరించి వర్మీ కంపోస్టు కేంద్రాల్లో నూర్పిడి చేసి ఇంకుడు తొట్టి నిల్వ చేసి వానపాముల ఉత్పత్తి ద్వారా సేంద్రీయ ఎరువు తయారు చేయడం జరుగుతుందన్నారు. సేంద్రీయ ఎరువును తక్కువ ధరలకు రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల పంటలకు ఎలాంటి చీడపీడ తెగుళ్ల సోకవన్నారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో సేకరించిన తడి చెత్త,పొడిచెత్తను వర్మీకంపోస్టు కేంద్రాల్లో నిల్వ చేయాలని ఆదేశించారు. అంతేకాకుండ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు అందుబాటులో ఉండి పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ,ఆనంద్,శ్రీనివాసులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ,మే 16,ప్రభాతవార్త :** మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సిసి రంగన్న డిమాండ్ చేశారు. మంగళవారం తేరుబజారులోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి ఫర్టిలైజర్ దుకాణం ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. బయోమందులు ఫర్టిలైజర్ దుకాణాల్లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించే షాపులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలు తీసుకుని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కావున అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# యం.గణపురంలో ఉపాధిపనులు తనిఖీ

- మండల అభివృద్ధిఅధికారి

**పగిడ్యాల,మే 16,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం యం.గణపురం గ్రామంలో చేపట్టిన జాతీయ ఉపాధిపనులను మంగళవారం మండల అభివృద్ధిఅధికారి బివి.రమణ తనిఖీ చేశారు.ఉపాధిపనులకు ఎంతమంది హాజరయ్యారనీ మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఉపాధిపనులనుకూలీలు నాణ్యతతోకూడిన పనులు చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో ఎపిఓ మద్దిలేటి, టీఏలు,సీనియర్ మేటీలు పాల్గొన్నారు.

# ప్రజలు డెంగీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**కల్లుదేవకుంట(మంత్రాలయం),మే 16,ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు డెంగీ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారిణి డా.భావన అన్నారు.మంగళవారం జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తద్వారా దోమలను నివారించి వ్యాధుల బారిన పడకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.మండల వైద్యశాఖ సిబ్బంది ప్రజలకు దోమల వలన వ్యాపించే వ్యాధులపట్ల అవగాహన కల్పించాలన్నారు.ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత,ఎంపిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు,సూపర్‌వైజర్లు మాధవస్వామి,భారతి ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యల కుటుంబాలను సందర్శించిన ఆర్‌డివో



**కోడుమూరు, మే 16, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలలో అప్పుల బాదలతో తనవు తాలించిన రైతు కుటుంబాలను మంగళ వారం కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ సందర్శించారు. మండలంలోని అనుగొండ గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు పోతుగంటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రైతు కుటుంబాలతో మాట్లాడారు. బాధిత రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అదే విధంగా మండలంలోని గోరంట్ల గ్రామంలోని సద్దల వెంకటేశ్వర్లు, ఇదే గ్రామంలోనే మరో రైతు బోయ బీడిగంట్లా గుండన్న,ఎర్రదొడ్డి గ్రామంలో బోయ హనుమంతు,లద్దగిరి గ్రామంలో గుడ్డేష్ క్రిష్టయ్యల రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆర్డీవో బాధిత కుటుంబాలకు హామీఇచ్చారు. ఈయన వెంట కోడుమూరు తాహశీల్దార్ శేషఫణి,అనుగొండ,లద్దగిరి,గోరంట్ల,ఎర్రదొడ్డి గ్రామాల విఆర్వోలు రామక్రిష్ణ,శ్రీనివసులు,మహేష్,రాఘవేంద్రలు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రికి ఆపరేషన్ డాక్టర్ లేరు

పత్తికొండ,మే16,ప్రభాతవార్త: నియోజకవర్గ కేం ద్రమైన పత్తికొండ 30 పడకల ఆసుపత్రిలో మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే డాక్టర్ లేకపోవడంతో నియోజకవర్గంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ 30 పడకల ఆసుప త్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే డాక్టర్ లేకపోవడంతో మహిళలు సుదూర ప్రాంతాల్లోని ఆసుప త్రులను ఆశ్రయిస్తున్నారని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గోపాలం ఉచ్చురప్ప తెలియజేశారు. పత్తికొండలో మహిళలకు,గర్బిణీ స్త్రీలకు సరైన వైద్యం అందడంలేదని అలాగే మహిళలకు కుటుంబ నియంత్రన ఆపరేషన్ చేయకపోవడంతో నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ ఆసుప త్రిలో అన్ని సౌకర్యాలు కల్పించినా డాక్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. జిల్లా అధికారులు ప్రభుత్వాసుపత్రిని కన్నెత్తి చూడడంలేదని పేరుకు మాత్రమే 30పడకల ఆసుపత్రి అని నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ చేసే డాక్టర్ లేకపోవడం పై పాలకులు తూతూ మంత్రంగా మాత్రమే ఆసుపత్రిని తనిఖీ చేస్తున్నారని విమర్శించారు. పాలకుల లోపాల వల్ల,అధికారుల నిర్లక్ష్యం వల్ల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయకపోవడం నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. అధికారులు పత్తికొండ ఆసుపత్రిని చిన్నచూపు చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే పాలకులకు,అధికారులకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమవుతుందన్నారు. ఈ ఆసుపత్రి పై ప్రత్యేకంగా జిల్లా యంత్రాంగం దృష్టిసారించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఆవు అడ్డురావడంతో ద్విచక్రవాహనం బోల్తా - ఇద్దరికి తీవ్ర గాయాలు

**బేతంచెర్ల,మే16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బలపాలపల్లె-పాపసానికొట్టాల గ్రామాల మధ్య ఆవు అడ్డురావడంతో ద్విచక్ర వాహనం బోల్తాపడి ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు తవిసికొండ గ్రామానికి చెందిన సుధాకర్,మహేష్‌లు బేతంచెర్లకు భవన కార్మికులుగా పనిచేసేందుకు వచ్చి తిరిగి వెలుతుండగా ద్విచక్ర వాహనానికి ఆవు అడ్డుగా వచ్చింది. దీనిని తప్పించేందుకుపోయి ద్విచ క్రవాహనం అదుపు తప్పింది. దీంతో సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మహేష్‌కు స్వల్ప గాయాలు కాగా ఇరువురికి బేతంచెర్ల వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు.

## నేడు అరటిసాగు పై అవగాహన సదస్సు

**చాగలమర్రి,మే16,ప్రభాతవార్త:** మండలంలోని చిన్నవంగలి గ్రామంలో ఈనెల 17వ తేదిన అరటిసాగు పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యానవన అధికారి నరేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని నల్లాల్లమ్మ గుడి వద్ద సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సులో కడప జిల్లా పులివెందుల వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ అరటి పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ రేష్మా,డాక్టర్ సునీల్‌కుమార్,దత్తారెడ్డిలు రైతులకు అరటిసాగులో నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం,తెగుళ్ల పై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలను,సలహాలను తెలియజేస్తారన్నారు. కావునా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఏపీ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, మే16, ప్రభాతవార్త ;** ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన అధ్యక్షులుగా నెల్లూరులో జరిగిన బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడానికి మరియు ప్రధాన కార్యదర్శి పోతావజ్జుల పురుషోత్తమశర్మ (తెనాలి)ని, కోశాధికారిగా కౌతా సుబ్బారావు(విజయవాడ)ని ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్‌కు, ప్రధాన కార్యదర్శి యనమండ్ర సాయిసురేష్‌కి, కోశాధికారి పోతావజ్జుల పురుషోత్తమశర్మ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ సంఘం నాయకులు అందరూ హాజరై నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మధుసూదనశర్మ తెలిపారు. మధుసూదనశర్మ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు రాష్ట్రంలోని వివిధ బ్రాహ్మణ సంఘాలు అభినందనలు తెలియజేశారు.

## జీపు జాతను జయప్రదం చేయండి -సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**బేతంచెర్ల,మే16,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి పై ఈనెల 17 నుండి 26వ తేది వరకు సీపీఐ నిర్వహించే జీపుజాత సమరభేరిని జయప్రదం చేయండని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎంతో మంది నాయకులు,మంత్రులు,ముఖ్యమంత్రులు,కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహించినా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమేనని ఆయన అన్నారు. జీపుజాతలో భాగంగా బేతంచెర్ల మండలంలో 17,18 తేదిల్లో బేతంచెర్ల సమగ్రాభివృద్ధి పై జీపుజాత నిర్వహించడం జరుగుతుందని దీనిలో ప్రతిఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 26 డోన్‌లో జరిగే బహిరంగసభకు భారీఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఆయనతోపాటు ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య,సీపీఐ మండల సహాయ కార్యదర్శి తిరుమలేష్,భాస్కర్,మధు తదితరులు ఉన్నారు.

## దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన

**వెల్దుర్తి,మే16,ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయాధికారిణి కవితబాయి దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులచే ఆమె వివిధ రకాల కథల పుస్తకాలను చదివించారు. వేసవికాలం సెలవుల్లో విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకే గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, సొసైటీ సభ్యులు ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో జాతీయ డెంగీ దినోత్సవంపై ర్యాలీ




గూడూరు, మే 16, ప్రభాతవార్త ః గూడూరు పట్టణంలో మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. మెప్మా అధికారి సూర్య నారాయణ ఆద్వర్యంలో డెంగీ దినోత్సవంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డెంగీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తం ఉండాలని ఆర్యోగ సూత్రాలను వివరిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివాణకు ప్రజలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# భానుడి భగ భగ

### - 45 డిగ్రీలు చేరుకున్నఉష్ణాగ్రత
### వడ దెబ్బ నుండి రక్షించుకోండి



**కోవెలకుంట్ల,మే 16,ప్రభాతవార్త :** వేసవి కాలము వర్షాలకు కురిసి అగినందును ప్రస్తుతము అదిక వేడి ఉందని బానుడు భగ భగ మంటున్నారు. ఇలాంటి సమయాలో వడదెబ్బ సోకే ప్రమాదము అదికము ఉందని చల్లని ప్రదేశాల్లో చేద తీర్చుకోవాలని సీనియర్ డాక్టరు జిల్లా డాక్టర్ల సంఘం అద్యక్షులు గౌరుగారి రామిరెడ్డి సూచించారు. మంగళవారమ అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రస్తుము ఉష్ణో గ్రతలు సుమారు 45 డిగ్రీలదాక ఉన్నాయని చెప్పారు. ఈ అదిక వేడి ఎక్కువ సేపు ఎండలో తిరిగితే వడ దెబ్బ సోకుతుందని చెప్పారు ఈ వడ దెబ్బ లక్షణాలు ఇలా ఉంటాయని చెప్పారు. తల తరగడము నీరసము తలనొప్పి, వికారము గుండెవేగముగా కొట్టుకోవడము ఏమి జరుగుతోందో తెలియని స్తితి అన్నారు. ఇవీ వడ దెబ్బ తుగులుతున్న వ్యక్తికి వచ్చే లక్షణాలని చెప్పారు. ఇలాంటి వారు వెంటనే నీ పట్టుకు వెల్లి పోవాలన్నారు. నీరుతాగాలిన తాగడము అలశ్యము చేస్తే ప్రణాలు పోవచ్చని చెప్పారు. నీడ పట్టుకు వెల్లినా లక్షణాలు తగ్గక పోతే అంబులెన్సు కుపోన్ చేయ్యలన్నారు. వైద్య సాయం వెంటనే పొందాలన్నారు

**వడదెబ్బ తగుల కుండ ఉండాలంటే మనము తీసుకోవల్సిన జాగ్రత్తలు;,,,,,**

నీరుబాగా తాగాలి దాహం వేయక పోయిన అప్పుడపు ్డు నీరు తాగుతూ ఉండాలి మద్యం తీసుకొంటే ఒంటిలోని నీరు తగ్గిపోతుంది వ్యక్తినిర ఝతీకరణానికి గురవుతాడు(డీహైడ్రేషన్) ఎండలో చల్లటి బీరు తాగడము ఒంటికి మంచిదని చాలా మంచిదని అనుకుంటారు. బీరులో అదిక మొత్తం నీరు ఉన్నమాట వాస్తవమే కాని అందులో అల్కాహాలు వుంది కదా? దీని వల్ల ఒంటిలోకి నీరు మూత్రము రూపంలో బయటికి వెళ్లిపోతుందన్నారు. ఒంటిలో నీటి శాతము తగ్గిపోతుందిని అల్కాహాలు వల్ల రక్తనాళాలు వ్యాకోచించి చర్మానికి రక్త ప్రసారము పెరుగుతుందచెప్పారు. గుర్తు పెట్టుకుఒండి ఎండ కాలంలో పగటి పూట అసలు మద్యం తాగడము తాగి ఎండలోవెళ్లడము అత్మహత్యాసదృశ్యమన్నారు.

వడ దెబ్బ తగలకుండా ఉండడానికివీలైనంత వరకు పడి నుంచి నాల్గుంటి వరకు ఎండలోకి వెళ్లకుండా ఉండాలన్నారు. తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే అప్పుడప్పుడు నీడ ప్రాంతానికి వెళ్లి బ్రేక్ తీసుకోవాలన్నారు. హైదరాబాదు మినహాయిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో గాలిలో తేమ ఎక్కువ దీఇన వల్ల ఎండకాలంలో చెమటలు బాగా పడుతాయి. మజ్జిగ,కొబ్బరినీరు లాంటివితరచూ తీసుకోవడము చాలా మంచిది. అలాగే వదులుగా ఉన్న నూలు దుస్తులు ధరించడము రోజుకు రెండు మూడు సార్లు స్నానము చేయడము మంచిదన్నారు. ఇవి వడదెబ్బకు ఉపశయన మార్గాలని చెప్పారు. ఎండ నుంచి ఇంటిలోకి వచ్చిన వెంటనే చన్నీటిలో స్నానము చేయకూడదు కనీసము ఐదు నిమిషాలు గ్యాప్ ఇవావ్లన్నారు. ఫ్యాన్ కింద లేదా ఎసిలో కూర్చుని పది నిమసాల తర్వాత చన్నీటి స్నానము చేసుకు ంటే మంచిదన్నారు. అలాగే ఎండలో వున్నప్పుడు వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు తలపై నీరు సోసుకోవచ్చు కానీ నీరు సోసుకున్న ఐదు నిమిషాలకుఎండలోకి పోవడము లేదా ఎండనుంచి నీడకు ఐదు నిమిషాలకు నీరు సోసుకోవడము మంచిదన్నారు. ఖీ,సొరకాయ, భీరకాయ లాంటి కాయగూరల్లో నీటి వాతము ఎక్కువ ఇలాంటి వాటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఖీరను రాత్రి పూటతీసుకోవాలి. ఊబకాయ ఉన్న వారికి వడ దెబ్బ తగిఏ అవకాశము ఎక్కువ వీరు తప్పనిసరిగా ఈజాగ్రత్తలేఉ తీసుకోవాలని చెప్పారు.



## నీళ్లు, నిధులు, నియామకాల్లో రాలయసీమకు సమాన వాటా ఇవ్వాలి

### - ఆర్‌ఎస్‌సీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**కౌతాళం, మే16, ప్రభాతవార్త ;** నీళ్లు, నిధులు, నియామకాల్లో సమాన వాట కావాలంటూ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చేస్తున్న సంతకాల సేకరణకు రాయలసీమ కో-ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర సభ్యులు మంగళవారం మద్దతు తెలిపారు. కౌతాళంలో వారానికి ఒకసారి నీళ్ల రావడం సిగ్గుచేటన్నారు. వేసవికాలంలో గ్రామాల్లో నీటిఎద్దడి ఎక్కువగా ఉందన్నారు. ప్రజల యొక్క నీటి అవసరాన్ని తీర్చడంలో నాయకులు విపలమయ్యారన్నారు. ఎరిగేరి, కౌతాళళ, సులేకేరి గ్రామాల్లో కరపత్రాల ఆవిష్కరణ చేసి సంతకాల సేకరణ చేయడం జరిగిందన్నారు. ఆర్‌సీసీ రాష్ట్ర సభ్యులు రవివర్మ, శాంతరాజు మాట్లాడుతూ తరతరాలు రాయలసీమ వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని అన్ని రంగాల్లోనూ రాయలసీమకు సమాన వాటా లేకుండా రాకుండా చేస్తున్న దొంగ నాయకుల కుతంత్రాలను బట్టబయలు చేసి మనకు న్యాయంగా రావాలసిన నీళ్లు, నిధులు, నియామకాల కోసం భావితరాల కోసం రాయలసీమ స్టీరింగ్ కమిటీ మరియు కలిసి వచ్చే ప్రజా విద్యార్థి, యువజన సంఘాల సమన్వయంతో రాయలసీమ వ్యాప్తంగా సంతకాల సేకరణ చేపడుతున్నామని చెప్పారు. అలాగే రాయలసీమలో ఉన్నటువంటి ప్రాజెక్టులను పూర్తి సామర్థ్యంతో నిర్మించి ప్రతి గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 23, 24వ తేదీల్లో రాయలసీమ వలస కార్మికుల చైతన్యయాత్రను జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## కౌతాళం గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన గ్రంథాలయం జిల్లాధికారి



**కౌతాళం, మే16, ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన కౌతాళంలోని గ్రంథాలయాన్ని మంగళవారం గ్రంథాలయ జిల్లాధికారి, చైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. గ్రంథాలయాల సేవలను ప్రజలకు అందించాలన్నారు. గ్రంథాలయం లో అన్ని సేవలను పాఠకులకు అందించాల న్నారు. నిరుద్యోగ యువతకు కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్స్, కరెంట్ అఫైర్స్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. ఈయన వెంట గ్రంథాలయ అధికారి మధులీన ఉన్నారు.

## దోమలను నివారించండి -డెంగ్యూనుండి కాపాడుకోండి



**కోవెలకుంట్ల,మే 16,ప్రభాతవార్త :** మన వీదిలో మన ఇంటి చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగ ఖఉంచు కుని దోమగలను నివారించుకుంటే డెంగ్యూలాంటి ప్రమాదకర వ్యాదులను అరికట్ట వచ్చని ప్రభుత్వం వైద్యలు డాక్టర్లు చంద్రశేఖరరెడ్డి రాబర్టుకొన్నెడి)మాయలూరు)సమబ్ యూనిట్ అఫీసర్లు మునిస్వామి వీరభద్ర ె విశ్వనాదులు కోరారు ,మంగలవారము ప్రపంచ డెంగ్యూ దినోత్సవమును పురస్కరించకుని స్థానిక ప్రభుత్వం వైద్యుల నేతృత వ్ంలోర్యాలీ చేపట్టారుఏ ఈర్యాలీ స్థానిక ప్రభుత్వం అసుపత్రి నుండి సంతపేట, స్టేట్‌బ్యాంకు రోడ్డు గ్రామ పంచాయిత అఫీసు,జమ్మలమడగు చౌరస్తా మీదుగా ర్యాలీ చేపట్టారు. ఈసందర్భముగా వైద్యలు మాట్లాడుతూ దోమల నిర్మూలనలో బాగంగా ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రై డే ప్రతి ఒక్కరు పాటించాలని అలాగే గ్రామాల్లో పరిశుబ్రత పాటిస్తే దోమల నుండి రక్షణ పొందవచ్చుఅన్నారు.

## క్యారంబోర్డు విద్యార్థులు గోల్‌ను పెంచుకోవడానికి ఉపయోగ పడతా

**కోవెలకుంట్ల,మే 16,ప్రభాతవార్త :** విద్యార్థులకు క్యారంబోర్డుపోటీలు వారి గోల్‌కు ఎంతో ఉపకరిస్తాయని సంజామల గ్రందాలయ అదికారిబాలాతిమ్మారెడ్డి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో బాగంగా మంగలవారము సంజామల గ్రందాలయంలో క్యారంబోర్డు పోటీలను అదికారి బాలతిమ్మారెడ్డి నిర్వహించారు. ఈ పోటీల్లో అదిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనా న్నరు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ఈ అట వల్ల క్యాన్ ఎక్కడ ఉంది ఎలా ప్రజంటు చేస్తే గోల్‌కి వెళ్లుతుందని లక్ష్యంలో అడుతారని చెప్పారు. అలాగే మెదడుకు ఎంతో పని చెప్పాల్సిన అవసరము ఉంటుందని చెప్పారు.

## ఇదేమి మండల సమావేశమండి బాబు

**మారని సమస్యలు..పరిష్కరించని అధికారులు**
**మొక్కుబడిగా సమావేశాలకు అధికారుల హాజరు**
**దారుణంగా ఉన్న పది ఉత్తీర్ణతపై జడ్పిటిసి ఆగ్రహం**



**ప్యాపిలి మే16(ప్రభాతవార్త):** ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మండల సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా మారాయి. అధికారులు సమావేశాలకు రావడం ప్రజా ప్రతినిధులు సమస్యలను ప్రస్తావించడం వెళ్ళిపోవడం తప ్ప పరిష్కరించింది ఏమి లేదు. ఇదేమి మండల సమావేశమండి బాబు అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ప్యాపిలి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో దారుణంగా పదవతరగతి ఉత్తీర్ణత శాతం నమోదు కావడంపై జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి విద్యాశాఖ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిసుంటే పలితాలు దారుణంగా రావడం ఏమిటని నిలదీశారు. ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న విబేధాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం ఏమిటని అగ్రహం వ్యక్తం చేశారు. ఒకదశలో ఉపాధ్యాయులు పని చేస్తున్నారా లేక గాడిదలు కాస్తున్నారా అని ఆవేశపడ్డారు. దారుణమైన పలితాలు వచ్చాయంటే ఉపాధ్యాయులు చదువు చెప్పడం లేదని అర్థమవుతుందని పేర్కొన్నారు. పదవతరగతి ఉత్తీర్ణత తగ్గడానికి కారణమైన ఉపాధ్యాయులపై కలెక్టరుకు పిర్యాదుచేస్తామన్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్పీపి గోకులలక్ష్మి, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, తాహసిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఈవోఆర్డీవో బాలక్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం

**అవుకు,మే16,ప్రభాతవార్త:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవుకు పట్టణంలోని పురవీధుల గుండా వైద్యసిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వేయకుండా దోమతెరలు వాడాలని,దోమకాటు నుండి రక్షణ పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆజాంఖాన్,డీహెచ్‌ఎం మల్లేశ్వరి,సూపర్‌వైజర్లు థెరిస్సమ్మ,దానమ్మ,ఏఎన్‌ఎంలు వెంకటేశ్వరమ్మ,దానమ్మ, మదారమ్మ,ఎంఎల్‌హెచ్‌పీలు సల్మా,ఫర్హాన్,జ్యోతి,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో డెంగ్యూను నియంత్రించవచ్చు




**చాగలమర్రి,మే16,ప్రభాతవార్త:** పూర్తి అవగాహనతో డెంగ్యూను పూర్తిగా నియంత్రించే అవకాశం ఉందని వైద్యాధికారి ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చాగలమర్రి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిని వ్యాపింపజేసే దోమలు పగటిపూట మాత్రమే కుడతాయన్నారు. టైగర్ దోమల వలన డెంగ్యూ వ్యాధి వస్తుందని కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ప్రతిఒక్కరు దోమతెరలు తప్పకుండా ఉపయోగించాలని,నీరు నిలువ లేకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీవో రమణమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్‌వైజర్లు ప్రమీలమ్మ,సీతా రాములు,వైద్య సిబ్బంది మనోహర్,ఎంఎల్‌హెచ్‌పీలు,ఆరోగ్య,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా తక్షణ సహాయం పంపిణీ



**చాగలమర్రి,మే16,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని 12వ వార్డులో న్యూ ఎస్సీ కాలనీలో నివాసముంటున్న బోడోళ్ల సుబ్బరాయుడు(48) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి సుదర్శన్‌రావు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసినవారు సహజ మరణం చెందితే రూ.లక్ష ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10వేలను మృతుడి భార్య స్వర్ణలతకు అందజేశామన్నారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నారా ఓబులేసు,సచివాలయ కార్యదర్శి మనోజ్,సచివాలయ వెల్ఫేర్ సహాయకురాలు నాగమణి,వలంటీర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భజన పోటీలలో విజేతగా నిలిచిన ఉయ్యలవాడ బృందం

**వెల్దుర్తి,మే16,ప్రభాతవార్త :** మండలంలోని చెరుకులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కొసనాపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన భజన పోటీలలో ఓర్వకల్లు మండలంలోని ఉయ్యలవాడ భజన బృందం విజేతగా నిలిచారు. ఈ పోటీలలో 18 బృందాలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. వీటిలో 9 బృందాలు విజేతలుగా నిలిచాయన్నారు. ఉయ్యలవాడ, శంకరాపురం, గుర్రంబాడు, ఆలంకొండ,పుల్లగుమ్మి, ఆలమూరు,గుండ ్లమల్లాపురంఅల్లినగరం గ్రామాలకు చెందిన బృందాలు గెలుపొందగా నిర్వాహకులు నగదు బహుమతులు వారికి అందించారు.

## భారత ప్రభుత్వ అవార్డు అందుకున్న వెల్దుర్తి 108 అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్‌బాష

**వెల్దుర్తి,మే16,ప్రభాతవార్త :** భారత ప్రభుత ్వ అవార్డు వెల్దుర్తి 108 అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్‌బాషకు తాను అందించిన సేవలకు దక్కింది. కర్నూలు పట్టణంలోని అంబేద్కర్ భవన ఆవరణంలో మంగళవారం అత్యవసర సర్వీసు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై శిక్షణ కార్యక్రమాన్ని పీస్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ రోడ్డు రవాణా,మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 108 అంబులెన్స్ సర్వీస్ జిల్లామేనేజర్ నవీన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా,దుర్గయ్య సభాధ్యక్షత వహించారు. రీసోర్స్ పర్సన్స్‌గా కొమ్ముపాలెం శ్రీనివాస్,జెవి క్రిష్ణుడు హాజరై 50 మంది డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అందరితో రోడ్డు సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. వెల్దుర్తికి చెందిన 108 అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్‌బాష దాదాపు 10 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ 15వేల మందిని రోడ్డుప్రమాదాలు జరిగిన సమయంలో,కరోనా సమయంలో కాపాడినందుకు అతని సేవలు గుర్తించి జిల్లామేనేజర్ నవీన్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందించి,సర్టిఫికెట్‌తో పాటు శాలువ,షీల్డుతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె మండల నాయకులు షేక్.అమీర్,చంద్రశేఖర్, నజీర్,రాజశేఖర్,ఈశ్వరయ్య,దస్తు తదితరులు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఉస్మాన్‌బాషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాడు-నేడు పనులు నత్తనడకన సాగడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**పాములపాడు రూరల్,మే16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బానుముక్కల గ్రామంలోని ఎంపియూపి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యవేక్షించారు. పాఠశాలలో నాడు-నేడు పనులు నత్తనడకన సాగడంపై ఎంఇవో బాలాజినాయక్‌పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో నాడు-నేడు పనులు చేపడుతుందని పాఠశాల ప్రారంభసమయంలోగా నాడు-నేడు పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ : ఎంఎల్ఏ



**పాములపాడు రూరల్,మే16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బానుముక్కలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ మంగళవారం భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామంలో రూ. 20లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి ఎంఎల్ఏ భూమిపూజ నిర్వహించారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ప్రజలు తమ దృష్టికి తీసుకవస్తే అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొంటామని ఎంఎల్ఏ ప్రజలకు తెలియచేశారు.కార్యక్రమంలో తహసిల్దార్ రత్నరాధిక,ఎంపిడివో సుమిత్రమ్మ,ఎస్ఐ అశోక్,రాఘవేంద్రప్రసాద్,రాష్ట్ర వడ్డెర కార్పోరేష్ డైరెక్టర్ రామసుబ్బయ్య,కో-ఆప్టెడ్ మెంబర్ ముర్తుజావలి,వైయస్ ఎంపిపి బండ్లమూరి వెంకటేశ్వర్లు,వైకాపా నాయకులు చౌదయ్య,ముడియాల వెంకటరమణారెడ్డి,నెమలిరమణారెడ్డి,శెట్టి శివలింగం,రాజన్న,బంగారు,రాములమ్మ,ఓబన్నగౌడు,మదిలేటిబాష,రేకిందర్ సాయికృష్ణ తదితరులు పాల్గొనా న్నరు.

## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డిఇఓ



**మహానంది, మే 16, ప్రభాతవార్త:** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్‌స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల అకస్మికంగా నంద్యాల జిల్లా డిఇఓ అనురాధ తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి సప్లమెంటరీ విద్యార్థులకు క్లాసులు ఇస్తున్నారా లేదా అనే విషయంపై తనిఖీలు నిర్వహించేందుకు వచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా పాఠశాలకు ఉపాధ్యాయులు హాజరవుతున్నారా లేదా అనే విషయంకూడ అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. డిఇఓ ఎం అనురాధ మాట్లాడుతూ పదవతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన క్లాసులు శ్రద్దగా విని సప్లమెంటరీ పరీక్షలు పాస్ అవ్వాలని విద్యార్థులకు సూచించారు. షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తున్నారా లేదా, విద్యార్థులు ఎంతమంది హాజరవుతున్నారు అన్న విషయాన్ని పరిశీలన నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్యను, ఆహారాన్ని ఇవ్వాలి - ఎమ్మెల్యే



**కొత్తపల్లి,మే 16,ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారాన్ని ఇవ్వాలని అలాగే సమయపాలన తప్పని సరిగా పాటించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలోని సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రభుత్వం నుండి వారు ఎంత లబ్ది పొందింది తెలుపుతు ఇంకా వస్తాయని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌కు అల్లా దయ కోసం మక్కా మదీనాలో దువా చేయండి



**ఆదోని,మే 16,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 2024లో తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక కావాలని వైకాపా పార్టీ ఘన విజయం సాదించాలని ఆదోని ఎమ్మెల్యేగా తనను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని అల్లా దయతో ముస్లింలకు అత్యంత పవిత్రమైన మక్కా మదీనాలో ప్రత్యేక దువా ప్రార్థన చేయాలని హజ్ యాత్రికులకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా హజ్ సొసైటీ ఆద్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం ఆదోని కమిటీ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్తున్న వారి కోసం గత పదేళ్లుగా భోజన వసతి కల్పిస్తున్న మూన్ ఆప్టికల్స్ యజమాని సలాం సాబ్‌ను ప్రతే య్కంగా అభినందించి అతని కుమారుడు శాబాజ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు అందరు ముందుకు రావాలని గత పదేళ్లుగా సేవా కార్యక్రమం చేస్తున్న మూన్ ఆప్టికల్స్ యజమాని సలాం అభివృద్ధి కోసం దువా చేయాలని హజ్ యాత్రికులకు ఎమ్మెల్యే విన్నవించారు. ముఖ్యంగా దేశంలో ఎక్కువ ప్రాంతాల్లో పార్టీల గెలుపోటములలో ముస్లిం మైనార్టీలు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంలో ముస్లింలు తనకు ఎంతో సహకరించారని ఇకముందు కూడా తనకు అలాంటి సహకారం అందించాలని కోరారు. ఆదోని నుండి ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వంలో రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి,మున్సిపాలిటీ స్థాయి పోస్టులు సాధించారని రాష్ట్ర కమిటీలో ముగ్గురు డైరెక్టర్లను జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా,మార్కెట్ యార్డు చైర్మన్‌గా మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ముస్లింలను నియమించడం జరిగిందని తెలిపారు. ఈద్గ నిర్మాణం కోసం రూ.2.60కోట్లు మంజూరు చేయించి టెండర్లు కూడా పిలవడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టామన్నారు. మైనార్టీ ఐటి కాలేజ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని అలాగే ప్రభుత్వ బాలికల ఉర్దూ కళాశాలను ఆదోనిలో ఏర్పాటు చేస్తామని ఇందుకోసం స్థలపరిశీలన పూర్తి అయిందని తెలిపారు. అర్ధాంతరంగా ఆగిపోయిన షాదీఖానా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇతర సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని మంగళవారం నాడే విజయవాడ నుండి వెళ్తున్న సుమారు 1831మంది యాత్రికుల కోసం ప్రత్యేకంగా రూ.14.51లు ప్రభుత్వం భరిస్తుందని ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ జీఓను జారీ చేసిందన్నారు. ప్రతి యాత్రికుడిపై రూ.80వేల భారం పడుతుందని ప్రచారం చేశారని ఆ ప్రచారాన్ని మొత్తం ప్రభుత్వమే భరించడం జరుగుతుందని ఎవరు కూడా ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు మౌలానా అబ్దుల్ మజీద్,కౌడల్‌పేట సయ్యద్ అమన్,ఎస్ఎంబి హన్ను,అహమద్,అహ్మద్ హుస్సే న్,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : మంత్రి జయరాం



**ఆస్పరి,మే 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైసిపి నాయకులు బాణసంచా పేల్చి పూలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక దస్తగిరి తాత దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం మంత్రి గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. పార్టీలు,కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి రూ.2కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయిస్తామన్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయ అధికారులు స్పందించకపోతే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సచివాలయ వ్యవస్థను దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో తీసుకొచ్చి గాంధీజీ కలలు గన్న స్వరాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలాంటి నాయకుడిని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. కావున రాబోవు రోజుల్లో కూడా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,సొసైటీ చైర్మన్ గోవర్ధన్,జడ్పిటిసి దొరబాబు,మాజీ కన్వీనర్ రామాంజనేయులు,సచివాలయ మండల కోఆర్డినేటర్ వెంకన్న,కన్వీనర్ పెద్దయ్య,ఆలూరు కన్వీనర్ వీరేష్,సొసైటీ సిఈఓ అశోక్,నాయకులు బసవరాజు,కరుణాకర్,ప్రభాకర్‌రెడ్డి, డిష్ హనుమంతు,ఎల్లప్ప, నాయుడు, నరసింహులు,హనుమంతు,ప్రభాకర్ యాదవ్,శివ,కౌలుట్లయ్య,లక్ష్మన్న,ఎంపిడిఓ రాధ,వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,కార్యకర్తలు తదితరులున్నారు.

# ప్యాన్ వద్దు..సైకిల్ ముద్దు



**ప్యాపిలి మే16(ప్రభాతవార్త):** రాజకీయాలలో శాశ్వత మిత్రులు..శాశ్వత శత్రువులు ఉండరన్నది జగమెరిగిన సత్యం. ప్రాణమిత్రులుగా ఉన్న వారు కూడ రాజకీయాలలో శత్రువులుగా మారడం, బద్ధశత్రువులుగా తలపడే వారు ఒకే గూటికి చేరడం రాజకీయచట్రంలో సహజంగా మారింది. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రికి నమ్మినబంటుగా నిలిచిన వైకాపా ఆవిర్భావం నుండి ప్యాన్ చెంతనే ఉన్న ప్యాపిలి నాయకులు సైకిలెక్కనున్నారు. ప్యాన్‌ను వీడి టిడిపి చెంతకు చేరడానికి యత్నిస్తున్నారు. ప్యాపిలికి చెందిన అంకిరెడ్డి వైకాపాలో కీలకనేతగా గుర్తింపు పొందారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నప్పటికి రాజకీయాలలో ప్రవేశించి బుగ్గనకు నమ్మినబంటుగా పని చేశారు. బుగ్గన ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆయన అనుచరునిగా గుర్తింపు పొందిన అంకిరెడ్డి భార్య గౌసియాబేగం వైకాపా మద్దతుదారురాలిగా ప్యాపిలి సర్పంచ్‌గా పోటిచేసి మూడు వేల మెజారిటితో విజయం సాధించారు. అదే విధంగా ఆమె ప్రస్తుతం ప్యాపిలి పట్టణ రెండవ ఎమ్పీటసిగా గౌసియాబేగం కొనసాగుతున్నారు. ప్యాపిలి సర్పంచ్‌గా పని చేసిన గౌసియాబేగం పట్టణంలో తాగునీటి సమస్యలను పరిష 2రించి ప్రజల మెప్పును పొందారు. మండలంలో అభివృద్ధి పనులు చేసిన వారికి బిల్లులు రావడం లేదని, కార్యకర్తల వద్దకు ఏ విధంగా వెళ్ళాలని, పని చేసేవారికి గుర్తింపు లేకపోతే ఏ విధంగా వైకాపా విజయానికి పని చేస్తారని ఇటివల నిర్వహించిన బహిరంగ సభలో అంకిరెడ్డి అసంతృప్తిని వ్యక్తంచేశారు. అంకిరెడ్డి దంపతులకు ఎటువంటి గుర్తింపు ఇవ్వడం లేదని అసంతృప్తిలో ఉన్న అంకిరెడ్డి దంపతులను బుజ్జగించడానికి వైకాపా నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలం అయినట్లు తెలిసింది. వైకాపాలో ప్రాధాన్యత లేక వైకాపాకు దూరంగా ఉన్న అంకిరెడ్డి తో టిడిపి నాయకులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కష్టకాలంలో కూడ వైకాపా బలోపేతం కోసం పని చేసిన అంకిరెడ్డి నందికోట్కూరు మునిసిపాలిటి కమీషనర్‌గా పని చేశారు. అంకిరెడ్డి దంపతులతో పాటు పంచాయితీ వార్డు సభ్యులు ఎస్‌కె.వలి కూడ టిడిపిలో చేరుతున్నట్లు తెలిసింది. ఎటువంటి ప్రాధాన్యత లేని,విలువలేని పార్టీలో ఉండటం భావ్యం కాదని భావించి టిడిపిలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు అంకిరెడ్డి తెలిపారు. అధికారపక్షంలో ఉండి కూడ వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తంచేశారు. వైకాపాలో కీలకంగా వ్యవహరించిన అంకిరెడ్డి దంపతులు సైకిల్ ఎక్కడానికి సిద్ధపడుతున్నారు. ప్యాపిలి మండలంలో అంకిరెడ్డి దంపతులు వైకాపాను వీడి టిడిపితో చేరితే మండలంలో రాజకీ య పరిణామాలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైకాపా లో నెలకోన్న అసమ్మతి జ్వాలలు ప్యాన్‌కు శాపంగా మారుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులపై తేనేటీగల దాడి

### - రిటైర్డ్ వి.ఆర్.ఓ. మృతి



**కొత్తపల్లి,మే 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వన పుణ్యక్షేత్రమైన శ్రీదంతాల లింగమయ్యస్వామి దేవస్థానం నందు పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన భక్తులపై తేనేటీగలు దాడి చేయడంతో ఒకరు మృతి చెందగా పలువురికి తవ్ర గాయాలు అయ్యాయి. మంగళవారం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం మాడుగుల గ్రామ సమీపంలోని నల్లమల అడవులలో వెలసిన శ్రీదంతాల లింగమయ్యస్వామికి మొక్కుబడి చెల్లించే కార్యక్రమానికి దాదాపు 200 మంది భక్తులు అక్కడికి చేరుకున్నారు. కార్యక్రమం నిర్వహిస్తుండగా హాఠాత్తుగా తేనేటీగలు దాడి చేయడంతో భక్తులు తీవ్ర భయాంధోళనకు గురి అయి పరుగులు తీశారు. దాదాపు 60 మందికి తీవ్రగాయలు కాగా ప్రాతకోటకు చెందిన రిటైర్డ్ వి.ఆర్.ఓ చిలకల వెంకటశివారెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన వారిని ఎర్రమఠం ప్రథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రధమ చికిత్స ల అనంతరం ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అదే మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే హుటాహుటిన వైద్యశాలకు చేరుకొని దాడిలో గాయపడిన వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అంధించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, అవసరమైతే మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు పంపేలా ఏర్పాట్లు చేయాలని వైద్యులకు సూచించారు.

## సమస్యను చెప్పుకోవడానికి వస్తే..దుర్బాషలాడి అవహేళన చేస్తారా..!

### - మండల వ్యవసాయాధికారిపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు రూరల్,మే 16,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలోని బిసి కాలనీ బిల్డింగ్స్‌లో తాగడానికి నీరు రావడం లేదని మా వీధికి పైప్‌లైన్ వేయడం లేదని మంగళవారం సచివాలయం ముందు ఆందోళనలు చేస్తుండగా మండల వ్యవసాయాధికారి జోక్యం చేసుకుని ఏంటి మాకు మీ తలనొప్పి అంటూ నానా దుర్బాషలాడి అవహేళన చేయడం సరైంది కాదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కాలనీలో తాగడానికి నీరు రావడం లేదని,మా వీధికి పైప్‌లైన్ వేయడం లేదని,మేము డబ్బులు కడతామన్న మా ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడం లేదని కొంతమంది మహిళలు సచివాలయం ముందు ఆందోళన చేశారన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతుండగా ఏఓ ఏంటి మాకు మీ తలనొప్పి అంటూ దుర్బాషలాడారన్నారు. మహిళలందరు మా సమస్య చెప్పుకోవడానికి వచ్చాము తాగడానికి నీళ్లు లేవు అని చెబుతుండగా ఇక్కడి నుంచి వెళ్లకపోతే మర్యాదగా ఉండదు చెప్పుతో కొడతాను అంటూ అవహేళన చేసి అవమానించారన్నారు. గ్రామానికి సంబంధించిన సమస్య గ్రామ సచివాలయ అధికారులు జోక్యం చేసుకోవాలి తప్ప అగ్రికల్చర్ ఆఫీసర్ జోక్యం చేసుకుని మహిళలను నానా దుర్బాషలాడడం సరైన పద్దతి కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అతనిని సస్పెండ్ చేసి మహిళలకు క్షమాపణ చెప్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై అగ్రికల్చర్ అధికారులు జెడి,ఏఓ స్పందించాలన్నారు. అలాగే డబ్బులు కడతామన్నా ఇళ్లకు కొళాయి కనెక్షన్లు ఇవ్వడం లేదని వెంటనే అధికారులు స ందించి ఆ వీధికి పైప్‌లైన్ వేసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్,గ్రామ కార్యదర్శి కిషన్,నాయకులు అంజి,రాజు,రఘువరన్, శివ,సుధాకర్,మహిళలు పాల్గొన్నారు.

**నేను దుర్భాషలాడ లేదు :- ఏఓ విశ్వనాథం**

జరిగిన విషయమై మండల వ్యవసాయాధికారి విశ్వనాథంను ప్రభాతవార్త వివరణ కోరగా నేను నా విధులలో భాగంగా రైతు భరోసా కేంద్రంను తనిఖీ చేయడానికి వెళ్లినప్పుడు ఉల్చాల గ్రామంలోని గ్రామస్తులు మంగళవారం మంచినీటి సమస్యపై రైతుభరోసా కేంద్రం బయట గట్టిగా అరుస్తుంటే మా శాఖ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వారితో మాట్లాడుతుండగా నేను కలుగజేసుకుని గట్టిగా ఒకరిపై ఒకరు అరుచుకోవద్దండి ఇది రైతుభరోసా కేంద్రం ఇది సచివాలయం కాదు మంచినీటి సమస్య గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీకి కంప్లైంట్ చేయాలని నేను చెప్పాను కానీ వారిపై దుర్బాషలాడడం కానీ లేదా వారిని గట్టిగా అర్చడం కానీ బెదిరించడం కానీ నేను చేయలేదు.



## చేపలు పట్టేవారికి సిఐ అవగాహన సదస్సు

**వెలుగోడు,మే 16,ప్రభాతవార్త:** వెలుగోడు మండల పరిధిలో చేపలు పట్టే వారికి ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణ్యం అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో జరిగిన సదస్సులో సిఐ మాట్లాడుతు చేపల వేటకు వెళ్ళేవారు తప్పని సరిగా లైఫ్ జాకెట్స్ మరియు గాలి ట్యూబ్స్ వాడాలని, ప్రమాదాలు జరగకుండా లైసెన్స్ ఉన్న వారు మాత్రమే రిజర్వాయర్‌లోకి చేపటు పట్టేందుకు దిగాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్మోహాన్, మత్స్యకారులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌హాక్ ఉర్దు హాక్ ఉర్దూ యూనివర్శిటి అభివృద్ధికి రూ.51.40

**కర్నూలు విద్య, మే 16, ప్రభాతవార్త:** నగరంలో అబ్దుల్ హాక్ ఉర్దూయూనివర్శిటి అభివృద్ధికి నిధులు గుంటూరులో యూనివర్శిటి ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. దీనికి రాష్ట్రముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వానికి యూనివర్శిటి వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ ఫజులుర్ రహిమాన్ కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్శిటి అభివృద్ధికి నిధులు, తాత్కాలిక భవన కల్పన మరియు గుంటూరులో యూనివర్శిటి సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు సహకరించిన రాష్ట్ర మైనార్టీశాఖ సెక్రెటరీ ఎఎండి ఇంతియాజ్, వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ ఫజులూరు రహిమాన్ ప్రతే య్క కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర ్భంగా వైస్ ఛాన్సులర్ మాట్లాడుతూ యూనివర్శిటికి మంజూరు కావాల్సి న నిధులు అనేక కారణాల వల్ల మంజూరు కాలేదని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీల అభివృద్ధికి సంబంధించిన సమీక్ష సమావేశంలో విద్య, సంక్షేమం, ఉర్దు భాషాభివృద్ధిపై చర్చించి డా.అబ్దుల్‌హాక్ యూనివర్శిటికి సంబంధించిన వివిధ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ఇందులో భాగంగా ఇన్‌ప్రాస్ట్రక్షర్ అభివృద్ధికి రూ.51.40 కోట్లు మంజూరు చేయడంతో యూనివర్శిటికి అభివృద్ధికి ఆనందదాయకం అన్నారు. అలాగే గుంటూరులో యూనివర్శిటి సెంటర్ ఏర్పాటు కూడ సిఎం సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు.

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన ఆర్జేడి



**శిరివెళ్ల, మే 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని య ర్రగుంట్ల గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం రీజినల్ జాయింట్ డైరెక్టరు నాగ లింగారెడ్డి సందర్శించారు. ఈసందర ్భంగా కళాశాలలోపనిచేస్తున్న లెక్చరర్ల టీచింగ్ ప్లాన్‌లను, టీచింగ్, టీచింగ్ డైరీలను తనిఖీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కళాశాలలో కలెక్షన్ల రిజిస్టర్, టర్మ ఫీజు,టూషన్ ఫీజు,స్పెషల్, యూడిఏ రిజిస్టర్‌లను, నెలసరి రివ్యూలలో భాగంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిషన్లు చేసుకునే విధానాన్ని కళాశాల తరగతుల నిర్వహణను గురించి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈకార్య క్రమంలో కళాశాలల లెక్చరర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి - ఎమ్మెల్యే



**మహానంది, మే 16, ప్రభాతవార్త:** అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 99వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గాజులపల్లె గ్రామంలో సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని అక్కడికక్కడికే పరిష్కరిస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా వర్సెస్ బుడ్డా

- నీరుచెట్టులో అబ్బాకొడుకు దోపిడి
- బుడ్డా వంశానికి ఘనమైన చరిత్ర ఉంది
- లోకేష్ లోఫర్ కాదా?
- బుడ్డా చిల్లర మాటలు మానుకో...




**నంద్యాల క్రైం, మే 16, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే శిల్పా, మాజీ ఎమ్మెల్యే బుడ్డా మధ్య మాటల యుద్ధం మొదలయింది. చిలికి చిలికి గాలివానలా మారి వ్యక్తిగత దూషణలకు దారితీసింది. ఈనెల 13న ఆత్మకూరులో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్రలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డిని లోకేష్ చీటింగ్ చక్రపాణి అంటూ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి రిటర్నుగిఫ్ట్ ఇస్తు లోకేష్ లోఫర్‌గా పిలవ్వండి ఈనేపథ్యంలో బుడ్డా వర్సెస్ శిల్పా తీవ్రపదజాలంతో విచక్షణ కోల్పోయి బూతుల పురాణం లేవనెత్తారు. ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణల పర్వానికి తెరలేపారు. మంగళవారం నంద్యాలోని పద్మావతీనగర్ వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తనపై అరోపణలు నిరూపించాలని సిబిఐతో దర్యాప్తు చేయించాలని చాలెంచ్ చేశారు. తనపై ఆసభ్య పదజాలంతో సంస్కృతిక సంస్కరణ లేకుండా వ్యక్తిగతంగా టార్గెట్ చేసి బూతులు మాట్లాడడం ఎంతవరకు సమంజసమో చెప్పాలన్నారు. చంద్రబాబు, లోకేష్ మెప్పుకోసం ఇలా విచక్షణా లేకుండా మాట్లాడడం బుడ్డాకు తగదన్నారు. స్వామిమాల వేసుకొని దుర్భాషలాడడం ఆయనకే చెందుతుందన్నారు. నన్ను చీటింగ్ అన్నప్పుడు నేను ఎందుకు లోఫర్ అనకూడదో సమాధానం చెప్పాలన్నారు. నారా లోకేష్..వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఏదో స్రి 2ప్ట్ ఇస్తే మాట్లాడడం సరికాదన్నారు. నాడుచేపట్టిన పాదయాత్రలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిపై మాట్లాడాటే తప్పా లోకేష్ లాగ పరణతి లేకుండా మాట్లాడలేదని గుర్తుచేశారు. ప్రజాక్షేత్రంలో మూడుసార్లు ఓడిపోయిన నువ్వు నన్ను దుర్భాషలాడుతావా అని బుడ్డాపై మండిపడ్డారు. నీరు చెట్టు కార్యక్రమంలో నిధులు కాజేసి నాపై అరోపణలు చేస్తావా చేతనైతే వర్ధన్‌బ్యాంకు విషయంలో జరిగిన కుంభకోణంపై సిబిఐకి ఫిర్యాదుచేయి దేనికైనాసిద్ధమని ఎమె మ్మెల్యే చాలెంజ్ విసిరారు. నేను తప్పుచేస్తే రాజకీయాలకు స్వస్థిపలుకుతా లేకుండా నువ్వు కూడ గుడ్‌బై చెబుతావా అని చాలెంజ్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉంటూ రూ.18 కోట్లకు అమ్ముడుపోలేదా అని గుర్తుచేశారు. బుద్ధిలేని బుడ్డారాజశేఖర్‌రెడ్డి మాటలను సరిచేసుకో లేకుంటే మర్యాద ఉండదని హెచ్చరించారు. సమయం...ప్లేస్ చెప్పు నేనోస్తానంటూ చాలెంజ్ విసిరారు. నన్ను చెప్పుతో కొడతావా... నాకు చెప్పులున్నాయి బ్రాండెడ్ కంపెనీవి కొట్టినా తెగవవని బదులిచా ్చరు. శ్రీశైలం పూజారి గంగాధర్‌ను దారుణంగా కొట్టిన సంగతి మరిచావా అని ప్రశి ్నంచారు. జనబలం ఉంది అంటున్నావు అలాగైతే మూడు సార్లు ఓడిపోయిన సంగతి చెప్పాలన్నారు. జగన్ పుణ్యమా అని ఎమ్మెల్యేగా కొద్దిపాటి మెజార్టీతో గెలిచావు అలాంటి వాడివి నాపై అరోపణలు, విమర్శలు చేస్తావా అంటూ మండిపడ్డారు. సొంత తమ్ముని్న మోసం చేశావు, తల్లికి మాట ఇచ్చి మోసగించావు నీవు నా నిజాయితీ క్యారెక్టర్ గురించి ఫైర్ అయ్యారు. ఇంతటితో దుర్భాషలాడడం, బూతులు వల్లించడం మానుకోవాలని వీటికి పులిస్టాప్ పెట్టాలని హితువు పలికారు.సమావేశంలో వైసీపీ నాయకులు సర్పంచ్‌లు తదితరులు పాల్గొనా న్నరు.